

కాకినాడ జిల్లాకు నాయకర్ పేరు పెట్టాలి

ప్రజాశక్తి- తాళ్లరేవు

కాకినాడ జిల్లాకు విద్యాదాత మల్లాడి సత్య లింగ నాయకర్ పేరు పెట్టాలని మాజీ జెడ్‌పిటిసి సభ్యురాలు పొన్నమండ రామలక్ష్మి, బిసి సంఘం నాయకుడు వాడ్రేవు వీరబాబు, తిరుమాని కుమారస్వామి డిమాండ్ చేశారు.కోరంగి పంచాయతీ దిండి గ్రామంలోని మల్లాడి సత్యలింగ నాయకర్ కమ్యూనిటీ భవనం వద్ద జాతీయ జెండా ఆవిష్కరించిన అనంతరం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఎంతోమంది విద్యార్థులకు విద్యాదానం చేసిన నాయకర్ కోరంగి ప్రాంతానికి చెందిన వాడు కావడం గర్వకారణం అన్నారు. ఈ కార్యక్రమంలో వాసంశెట్టి త్రిమూర్తులు, పెమ్మాడి శ్రీను, పట్టా ఈశ్వరరావు, ఎం. దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.

మువ్వన్నెల పతాక రెపరెప

79వ స్వాతంత్ర దినోత్సవాన్ని జిల్లావ్యాప్తంగా బుధవారం ఘనంగా నిర్వహించారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో జెండాలు ఎగరేశారు. చిన్నారులకు చాక్లెట్స్ పంచిపెట్టారు.

ప్రజాశక్తి-యంత్రాంగం

రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపించేందుకు కూటమి ప్రభుత్వం విశేష కృషి చేస్తోందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అన్నారు. కాకినాడ పోలీస్ పెరేడ్ మైదానంలో నిర్వహించిన వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా హాజరై, జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం పోలీస్, ఎన్‌సిసి దళాల గార్డ్ ఆఫ్ ఆనర్ స్వీకరించారు. అనంతరం ఆయన ప్రజల నుద్దేశించి ప్రసంగించారు.ఈ కార్యక్రమంలో మంత్రి పవన్ కల్యాణ్ సతీమణి అన్నా లెజ్నేవా, జిల్లా కలెక్టర్ షాన్‌హన్ సగిలి, కాకినాడ ఎంపి తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్, ఎంఎల్‌సిలు కర్రి పద్మశ్రీ, పేరాబత్తుల రాజశేఖరం, సిటీ ఎంఎల్‌ఎ వనమాడి కొండబాబు, కాకినాడ రూరల్ ఎంఎల్‌ఎ పంతం నానాజీ, పెద్దాపురం ఎంఎలఎ నిమ్మకాయల చినరాజప్ప, రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ చైర్మన్ తోట సుధీర్, డిసిసిబి చైర్మన్ తుమ్మల బాబు, ఎస్‌పి జి.బిందుమాధవ్, జెసి రాహుల్ మీనా తదితరులు పాల్గొన్నారు. జిజిహెచ్ శానిటేషన్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో 78 మీటర్ల జాతీయ పతాకంతో జిజిహెచ్ తల్లి బిడ్డ విగ్రహం వద్ద నుంచి జిల్లా కలెక్టర్ కార్యాలయం మీదుగా ర్యాలీ నిర్వహించారు. కె.సత్తిరాజు, పలివెల వీరబాబు, సిహెచ్.విజయ్ కుమార్, జె.శేషు, ఆర్.రమేష్, జె.లక్ష్మీప్రియ, కృష్ణవేణి, కుమారి, మంగతాయారు, తలుపులమ్మ, వాసు, శ్రీకాంత్, దుర్గా ప్రసాద్, వసంత్ మేడిశెట్టి వెంకటరమణ పాల్గొన్నారు.

కలెక్టరేట్‌లో జాతీయ జెండాను కలెక్టర్ షాన్ మోహన్ సగిలి, జెసి రాహుల్ మీనా, ట్రైనీ కలెక్టర్ మానీషా,



కాకినాడలో 78 మీటర్ల జాతీయ పతాకాన్ని ప్రదర్శిస్తున్న శానిటేషన్ వర్కర్స్



డిఆర్‌ఒ వెంకటరావులతో కలిసి ఎగరేశారు. ఆదిత్య డిగ్రీ కళాశాలలో కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బిఇవిఎల్ నాయుడు పతాకాన్ని ఎగురవేశారు. ప్రిన్సిపల్స్ కె.కరుణ, డి.బ్యూలా, ఎండి షాహిద్దీన్, వైస్ ప్రిన్సిపల్ సత్యనారాయణ పాల్గొన్నారు. ఏటిమొగ వెహికల్ యార్డ్ వద్ద క్లాప్ డ్రైవర్ల వేడుకలు నిర్వహించారు. సిఐటియు నగర కన్వీనర్ మలకా వెంకటరమణ పాల్గొన్నారు. యూనియన్ అధ్యక్షులు ఇస్మాయిల్, కార్యదర్శి శివ శ్రీను, దుర్గాప్రసాద్, గంగాధర్, కుమార్, శ్రీను, భద్ర, దుర్గ బాబు, రమణ, సూరిబాబు పాల్గొన్నారు. జెఎన్‌టియుకెలో విసి సిఎస్ఆర్‌కె.ప్రసాద్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ భావన, టిడిపి జిల్లా అధ్యక్షుడు జ్యోతుల నవీన్ కుమార్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఎంఎల్‌ఎ వనమాడి కొండబాబు, ఎంఎల్‌సి రాజశేఖర్, చిక్కాల రామచంద్రరావు పాల్గొన్నారు. వైసిపి కార్యాలయంలో నాయకులు జండా ఆవిష్కరించారు.

కాకినాడ రూరల్ వలసపాకల, సుందరయ్య కాలనీ సిఐటియు కార్యాలయం వద్ద జాతీయ జెండాను మాజీ సైనికులు తిరుమలశెట్టి నాగేశ్వరరావు ఎగుర వేశారు. సిఐటియూ రూరల్ కార్యదర్శి తొట్టిపూడి రాజా పాల్గొన్నారు. చింతపల్లి అజయ్ కుమార్, సత్యనారాయణ, బలరాం, సంగీతరావు, రాంబాబు, నూకరాజు, సాయి, రాజు, చంద్రశేఖరు, అప్పలరాజు, రామకష్ణ, రాఘవులు, నాగేంద్ర, రామకష్ణ, సురేంద్ర, శ్రీను, వీరబాబు, నూకరాజు, నీలయ్య పాల్గొన్నారు.

పెద్దాపురం సిపిఎం ఆధ్వర్యంలో యాసలపు సూర్యారావు భవనంలో రొంగల సబ్బలక్ష్మి జాతీయ జెండాను ఆవిష్కరించారు. పార్టీ మండల కార్యదర్శి డి.క్రాంతి కుమార్, సిరపరపు శ్రీనివాస్, చింతల సత్యనారాయణ, గడిగట్ల సత్తిబాబు, వడ్డి సత్యనారాయణ, దారపురెడ్డి కృష్ణ, డి.సత్యనారాయణ, కూనిరెడ్డి నరసింహమూర్తి, అప్పన్న, సిరపరపు మరిడియ్య, రొంగల వీర్రాజు, తైనాల శ్రీను, తాడిశెట్టి గంగ పాల్గొన్నారు. రెవెన్యూ కార్యాలయంలో ఆర్‌డిఒ శ్రీరమణి, మండల కార్యాలయంలో ఎంపిడిఒ శ్రీలలిత, తహశీల్దారు వెంకటలక్ష్మి పాల్గొన్నారు.

రౌతులపూడి తహశీల్దార్ నరేష్ జాతీయ జెండాను ఎగరవేశారు. ప్రభుత్వాసుపత్రిలో వైద్యాధికారి డాక్టర్ సునీత, మండల కార్యాలయంలో ఎంపిపి గంటిమల్ల రాజ్యలక్ష్మి, జెడ్‌పిటిసి గొల్లు లక్ష్మణ మూర్తి, పి.సాంబశివరావు పాల్గొన్నారు.

జగ్గంపేట ఎంఎల్‌ఎ జ్యోతుల నెహ్రూ జాతీయ జెండాను ఎగురవేశారు. ఎంపిపి అత్తులూరి నాగబాబు, సర్పంచ్ బచ్చల నాగరత్నం, ఎస్‌విఎస్ అప్పలరాజు, మారిశెట్టి భద్రం, జీను మణిబాబు, పాండ్రంకి రాంబాబు, దేవరపల్లి మూర్తి, నాగేంద్ర చౌదరి, ఎంపిడిఒ ఎవిఎస్.చంద్రశేఖర్, జివివిఎస్‌కె.ప్రసాద్ పాల్గొన్నారు. పోలీసు స్టేషన్‌లో సిఐ వైఆర్‌కె.శ్రీనివాస్, రెవెన్యూ కార్యాలయంలో తహశీల్దార్ జెవిఆర్.రమేష్, ఐసిడిఎస్ కార్యాలయంలో సిడిపిఒ ఎం.పూర్ణిమ, వ్యవసాయ శాఖ కార్యాలయంలో ఎడి జి.శ్రీనివాస్, సబ్ ట్రెజరీ కార్యాలయంలో ట్రెజరీ అధికారి బేగం జాతీయ పతకాలను ఆవిష్కరించారు.

తుని టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు యనమల రామకృష్ణుడు, ప్రభుత్వ విప్ తుని ఎంఎల్‌ఎ యనమల దివ్య తుని పట్టణ మున్సిపాలిటీ కార్యాలయంలో జెండా ఎగరేశారు. మున్సిపల్ చైర్మన్ నార్ల భువన సుందరి, మాజీ ఎంఎల్‌ఎ రాజా అశోక్ బాబు, నార్ల రత్నాజీ, చింతమనేడు అబ్బాయి, కుసుమంచి శోభారాణి పాల్గొన్నారు.

గొల్లప్రోలు మున్సిలప్ చైర్పర్సన్ గండ్రేటి మంగతాయారు, తహశీల్దారు గోపాలకృష్ణ, ఎంపిపి అరిగెల అచ్చమ్మ జాతీయ జెండాను ఆవిష్కరించారు. జనసేన పార్టీ ఇంచార్జ్ మర్రెడ్డి శ్రీనివాస్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఎంపిడిఒ కె.స్వప్న, ఎంఇఒ శివప్రసాద్ మున్సిపల్ కమిషనర్ ఎన్.కనకారావు, సునీల్ కుమార్, ఊట నాని బాబు, నవీన్‌చంద్ర గండ్రేటి శ్రీరామచంద్రమూర్తి పాల్గొన్నారు.

సామర్లకోట ప్రభుత్వ క్లస్టర్ ఆసుపత్రి వద్ద సూపరింటెండెంట్ డాక్టర్ అమల ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో ఎంఎల్‌ఎ నిమ్మకాయల చినరాజప్ప జాతీయ జెండాను ఆవిష్కరించారు. మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ అనిశెట్టి శ్రీవిద్య, చైర్‌పర్సన్ గోకిన సునేత్రాదేవి, కౌన్సిలర్లు, తహశీల్దార్ కొవ్వూరి చంద్రశేఖర్ రెడ్డి, విస్తరణ శిక్షణ కేంద్రంలో ప్రిన్సిపాల్ కెఎన్‌వి ప్రసాదరావు, మండల కార్యాలయంలో ఎంపిపి బొబ్బరాడ సత్తిబాబు, పోలీస్ స్టేషన్ సిఐ కృష్ణ భగవాన్, రైల్వే స్టేషన్ వద్ద స్టేషన్ మేనేజర్ ఎం.రమేష్, ప్రతిభ విద్యానికేతన్ హైస్కూల్‌లో కరస్పాండెంట్ ఎస్‌వివిజి ప్రకాష్, ప్రభుత్వ జూనియర్ కళాశాల వద్ద ప్రిన్సిపల్ శ్రీదేవి ఆధ్వర్యంలో జాతీయ పతాకాలను ఆవిష్కరించారు. మున్సిపల్ కమిషనర్ అనిశెట్టి శ్రీవిద్య , ఎంపిడిఒ కాదా హిమ మహేశ్వరి, ఎంఇఒలు వై.శివరామకృష్ణయ్య, పి.పుల్లయ్య పాల్గొన్నారు. డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో స్థానిక బల్ల మార్కెట్ సెంటర్లో సైపిరెడ్డి యువరాజ్ ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. సిపిఎం నాయకులు కరణం గోవిందరాజు, బాలం శ్రీనివాస్, కె.వరలక్ష్మి, చల్లా మహేష్, కె.పవన్, బి.సత్తిబాబు. సానిపిని హరిబాబు, మోటూరు నగేష్, సైట్ రెడ్డి, మురళీకృష్ణ, టి.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

శంఖవరం కత్తిపూడిలోని శ్రీమారుతి విద్యాలయంలో చైర్మన్ కడారి తమ్మయ్య బాబు ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. ప్రిన్సిపల్ ఆదినారాయణ పాల్గొన్నారు.

తాళ్లరేవు ఎంపిపి రాయుడు సునీత జాతీయ జెండాను ఆవిష్కరించారు. రెవెన్యూ కార్యాలయం వద్ద తహశీల్దార్ పి.త్రినాథరావు, పోలీస్ స్టేషన్ వద్ద ఎస్ఐ పి.సత్యనారాయణ, సర్పంచుల సమాఖ్య అధ్యక్షుడు టిల్లపూడి నాగేశ్వరరావు, మాజీ జెడ్‌పిటిసి పొన్నమండ రామలక్ష్మి, టి.ఈశ్వరరావు, జెండాలను ఆవిష్కరించారు.

కరప ఎంపిడిఒ ఎం.అనుపమ, జెడ్‌పిటిసి యాళ్ల సుబ్బారావు, ఎంపిపి పెంకే శ్రీలక్ష్మి, తహశీల్దారు తుమ్మల దుర్గాప్రసాద్, ఎస్ఐ టి.సునీత, గొడ్డటిపాలెం సర్పంచ్ గోన అనూష ఆంజనేయులు, జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. డాక్టర్ చప్పడి వెంకటేశ్వరరావు, జనసేన నాయకులు నక్కా బ్రహ్మాజీ, నక్కా రాజబాబు, వాసంశెట్టి సురేష్, వాసంశెట్టి సూర్యనారాయణ, సొసైటీ డైరెక్టర్ జి.రాంబాబు పాల్గొన్నారు.

గండేపల్లి ఎంపిడిఒ చంద్రరావు, ఎంపిపి చలగళ్ల దొరబాబు, జెడ్‌పిటిసి వెంకటలక్ష్మి మంగతాయారు బాబు జెండా ఆవిష్కరించారు. టిడిపి మండల అధ్యక్షుడు పోతుల మోహనరావు, పరిమి బాబు, సుంకవల్లి రమేష్, బొల్లంరెడ్డి రామకృష పాల్గొన్నారు.

ప్రత్తిపాడు ఎంఎల్‌ఎ వరుపుల సత్య ప్రభ జెండాను ఆవిష్కరించారు. కోర్టు వద్ద జూనియర్ సివిల్ జడ్జి లంక గోపీనాథ్ పాల్గొన్నారు. ఎంపిడిఒ కుమార్ బాబు, ఎంఇఒ వి.రాజబాబు, యాళ్ళ జగదీశ్, చక్కపల్లి నవీన్ పాల్గొన్నారు.

ఏలేశ్వరం మండల కార్యాలయంలో ఎంఎలఎ వరుపుల సత్యప్రభ జెండాను ఆవిష్కరించారు. అనంతరం రైతులకు 80 శాతం సబ్సిడీపై డ్రోన్లను అందజేశారు. ఈ కార్యక్రమాల్లో ఎంపిపి గొల్లపల్లి బుజ్జి, చైర్‌పర్సన్ అలమండ సత్యవతి, వార్డ్ కౌన్సిలర్లు అలమండ చలమయ్య, బొదిరెడ్డి గోపి, మూది నారాయణస్వామి, వై.నాగబాబు, కోణాల వెంకటరమణ, పెంద్ర శ్రీను, కమిషనర్ ఎం సత్యనారాయణ, పాల్గొన్నారు.

పిఠాపురం మున్సిపల్ కార్యాలయంలో చైర్‌పర్సన్ గండేపల్లి సూర్యావతి, పాడా కార్యాలయంలో పీడీ చైత్రవర్షిణి, జనసేన కార్యాలయం వద్ద నియోజకవర్గ ఇన్‌ఛార్జి మర్రెడ్డి శ్రీనివాసు, మాజీ ఎంఎల్‌ఎ ఎస్‌విఎస్ఎన్ వర్మ, వైసిపి కార్యాలయం వద్ద రావుల మాధవరావు జెండాను ఆవిష్కరించారు. సిపిఎం కార్యాలయం వద్ద కోనేటి రాజు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. జిల్లా నాయకులు డి.శేషబాబ్జి పాల్గొన్నారు.



జాతీయ పతాకానికి వందనం చేస్తున్న కలెక్టర్ షాన్‌మోహన్



తునిలో..



జగ్గంపేటలో...



తాళ్లరేవులో..



పెద్దాపురంలో...



కాకినాడ రూరల్‌లో...



గండేపల్లిలో..



ప్రత్తిపాడులో...



సామర్లకోటలో..



కాకినాడలో సుందరయ్య భవనంలో సిపిఎం ఆధ్వర్యాన వేడుకలు

స్వాతంత్ర్యాన్ని కాపాడుకుందాం : సిపిఎం

ప్రజాశక్తి-కాకినాడ

త్యాగాలతో సాధించుకున్న భారత స్వాతంత్రాన్ని కాపాడుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి కరణం ప్రసాదరావు పిలుపునిచ్చారు. స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా స్థానిక కచేరి పేట సుందరయ్య భవన్ వద్ద కె.వీరబాబు అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో ప్రసాదరావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్రిటిష్ కంపెనీ పాలనకు వ్యతిరేకంగా 100 ఏళ్లు, బ్రిటిష్ ప్రభుత్వ పాలన వ్యతిరేకంగా 90 ఏళ్లు పోరాడిన చరిత్ర ఉందన్నారు. అశేష ప్రజానీకం అనేక సంస్థల ఆధ్వర్యంలో జాతీయ ఉద్యమంలో పెద్ద సంఖ్యలో పాల్గొని చరిత్ర సృష్టించారని తెలిపారు. యువ కిశోరాలు తమ ప్రాణాలను ప్రాయంగా అర్పించారని పేర్కొన్నారు. కేంద్ర పాలకులు అనుసరిస్తున్న విధానాలు దేశ సార్వభౌమత్వాన్ని దెబ్బతీస్తున్నాయని విమర్శించారు. పౌరులంతా దేశ సమైక్యత, మతసామరస్యం కోసం నిలబడాలని సిపిఎం పిలుపునిస్తోందన్నారు. పార్టీ నాయకులు జి.బేబీరాణి, కెఎస్.శ్రీనివాస్, సిహెచ్.రాజ్ కుమార్, పలివెల వీరబాబు, కె.సత్తిరాజు, కె.నాగజ్యోతి, సిహెచ్.వేణు, నాగాబత్తుల సూర్యనారాయణ, మేడిశెట్టి వెంకట రమణ, ఎ.ఏడుకొండలు, పి.రాజేంద్ర ప్రసాద్, టి.రాణి, సిహెచ్.విజయ్ కుమార్, వి.చంద్రరావు, జైరామ్, నాగలక్ష్మి, భూలక్ష్మి, రవి పాల్గొన్నారు.

పోరాట యోధుల స్ఫూర్తితో ముందుకు సాగాలి

ప్రజాశక్తి- పెద్దాపురం

దేశం కోసం త్యాగాలు చేసిన పోరాట యోధుల స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలని యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు నక్కా వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం స్థానిక యాసలపు సూర్యారావు భవనంలో సిరపరపు శ్రీనివాస అధ్యక్షతన ప్రజా సంఘాల ఆధ్వర్యంలో '78 సంవత్సరాల స్వాతంత్ర స్వప్నాలు-సాకారాలు'అనే అంశంపై నిర్వహించిన సదస్సులో ఆయన ప్రసంగించారు. స్వాతంత్ర పోరాటానికి ముందు భారతదేశ స్థితిగతులు, రాచరిక పాలన, వ్యాపారం పేరుతో బ్రిటిష్ వారు వచ్చిన తీరు, భారతదేశాన్ని ఆక్రమించుకున విధానాలు, వారు సాగించిన దోపిడీ తదితర అంశాలన్నీ అందరికీ అర్థమయ్యే రీతిలో వివరించారు. లౌకిక, సామ్యవాద రాజ్యాంగాన్ని పరిరక్షించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఈ సదస్సుల్లో యుటిఎఫ్ జిల్లా గౌరవాధ్యక్షుడు సాయిరాం, జిల్లా కార్యదర్శి ఎంఎస్‌సి మూర్తి, సిఐటియు నాయకులు క్రాంతి కుమార్ గడిగట్ల సత్తిబాబు, యుటిఎఫ్ నాయకులు సూరిబాబు, ప్రసాద్, సత్యనారాయణ, కేదారి నాగు, వీర్రాజు, కృష్ణ, బల్లమూడి సూర్యనారాయణ మూర్తి తదితరులు పాల్గొన్నారు.



సభలో ప్రసంగిస్తున్న వెంకటేశ్వర్లు

యథేచ్ఛగా మద్యం విక్రయాలు

ప్రజాశక్తి- సామర్లకోట, గొల్లప్రోలు, పిఠాపురం

సామర్లకోటలో స్వాతంత్ర్య దినోత్సవం రోజున మద్యం అమ్మకాలు జోరుగా సాగాయి. ఆగస్టు 15 స్వాతంత్ర దినోత్సవం, అక్టోబర్ 2 గాంధీ జయంతి రోజున, జనవరి 26వ తేదీ ఘనతంత్ర దినోత్సవం రోజుల్లో మద్యం అమ్మకాలను ప్రభుత్వం నిషేధించిన విషయం తెలిసిందే. మద్యం ప్రియులు బహిరంగంగానే నడిరోడ్డుపై మద్యం కొనుగోలు చేసుకుని వెళ్లారు. సామాన్యంగా అమ్మే ధర కంటే ఒక్కో బాటిల్‌పై రూ.50 అదనంగా వసూలు చేస్తూ అమ్మకాలు సాగించారు. బహిరంగంగా షాపుల షట్టర్లు తెరిచి జేబుల్లో ఫాంట్ జేబుల్లో మందు సీసాలు పెట్టుకొని మద్యం డెలివరీ ఇచ్చారు.

గొల్లప్రోలు నగర పంచాయతీ పరిధిలో బెల్ట్ షాపుల ద్వారా జోరుగా మద్యం అమ్మకాలు జోరుగా సాగాయి. అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో మందుబాబులకు అదనపు డబ్బులు చెల్లించి మద్యం విక్రయించారు.

పిఠాపురం మద్యం దుకాణాలు మూసి ఉన్నా సరే అడ్డదారిన గుట్టుచప్పుడు కాకుండా మద్యం అమ్మకాలు సాగించారు. మద్యం దుకాణాల వద్ద బైకుల్లో మద్యం సీసాలు పెట్టి మరీ విక్రయాలు సాగించారు. ఒక్కో బాటిల్‌కు అదనంగా రూ.50 వసూలు చేశారు.

ఆలయంలో ఎంఎల్‌ఎ చినరాజప్ప పూజలు

ప్రజాశక్తి - సామర్లకోట

సామర్లకోట కుమార రామ భీమేశ్వర స్వామి ఆలయంలో వరలక్ష్మి వ్రత పూజలను ఘనంగా నిర్వహించారు. ఎంఎల్‌ఎ నిమ్మకాయల చినరాజప్ప పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. సామూహిక వ్రత పూజలను ఆలయ కార్యనిర్వహణాధికారి బళ్ల నీలకంఠం, మాజీ ట్రస్ట్ బోర్డు చైర్మన్ కంటే బాబు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. టిడిపి నాయకులు బలుసు వాసు, కాపవరపు కుమార్, అందుగుల జార్జి చక్రవర్తి, వల్లూరి దొరబాబు పాల్గొన్నారు.

పంటల బీమా గడువు పెంచాలి

ప్రజాశక్తి-కాజులూరు

పంటల బీమా గడువు పెంచాలని మండలంలోని పలు గ్రామాలకు చెందిన రైతులు కోరుతున్నారు. శుక్రవారం కాజులూరులో పలు గ్రామాలకు చెందిన రైతులు చోడిశెట్టి ఉదయ భాస్కర్, యాళ్ళ బ్రహ్మన్న, నందికోళ్ల సత్తిబాబు, బొండా ప్రసాద్, కంబాల వీరబాబు మాట్లాడారు.

వృద్ధులకు మంచాల అందజేత

ప్రజాశక్తి - పెద్దాపురం

పెద్దాపురం క్రాప్స్ ఆధ్వర్యంలో శుక్రవారం పాస్టర్ చందు స్టీఫెన్ నిర్వహిస్తున్న ఆశ్రమంలో ఉన్న 22 మంది వృద్ధులకు మంచాలు బహూకరించారు. ఈ కార్యక్రమంలో క్లాప్స్ వ్యవస్థాపకులు డాక్టర్ లంక పురుషోత్తమ దాస్, అధ్యక్షులు జి.సత్యానందం, కన్వీనర్ డాక్టర్ సిబిఐ సుకుమార్, డాక్టర్ వైఆర్.మన్నా, డాక్టర్ డిఎస్‌పి.రావు, ఎన్.సామ్యూల్, ఈ ప్రభుదాస్, ఎం.రవీంద్ర, ఎల్.మోజెస్ కుమార్, అరుణ్ కుమార్ పాల్గొన్నారు.

'ప్రతిభ'లో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

ప్రజాశక్తి- సామర్లకోట

సామర్లకోట ప్రతిభ విద్యా నికేతన్ పాఠశాలలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. పాఠశాల కరస్పాండెంట్ ఎస్‌వివిజి. ప్రకాష్, డైరెక్టర్ సుధారాణి ప్రకాష్ దంపతులు ఈ వేడుకలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ టి.సునీత, వైస్ ప్రిన్సిపల్ పి.శ్రీగౌరి, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



వేడుకల్లో భాగంగా ఉట్టి కొడుతున్న విద్యార్థులు



మహిళలకు ఉచిత బస్సు పథకం ప్రారంభం

మహిళలకు ఉచిత బస్సు పథకం స్త్రీ శక్తి పథకాన్ని శుక్రవారం ప్రారంభించారు. జిల్లాలోని పలు ఆర్‌టిసి డిపోల్లో పలువురు ప్రజాప్రతినిధులు ఈ పథకాన్ని ప్రారంభించారు.

ప్రజాశక్తి-యంత్రాంగం

కాకినాడ మహిళల అభ్యున్నతే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం నేటి నుంచి అమలు చేస్తున్న స్త్రీ శక్తి పథకాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ సగిలి అన్నారు. కాకినాడ ఆర్‌టిసి కాంప్లెక్స్‌లో నిర్వహించిన స్త్రీ శక్తి పథకం ప్రారంభోత్సవంలో రాజ్యసభ ఎంపీ సానా సతీష్ బాబు, కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్, ఎంఎల్‌సిలు కర్రి పద్మశ్రీ, పేరాబత్తుల రాజశేఖరం, కాకినాడ పట్టణ, రూరల్ ఎంఎల్‌ఎలు వనమాడి వెంకటేశ్వరరావు, పంతం నానాజీ ఇతర ప్రజాప్రతినిధులతో కలిసి కలెక్టర్ పాల్గొన్నారు. జెండా ఊపి మహిళలకు ఉచిత బస్సు పథకాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన రవాణా అధికారి ఎం.శ్రీనివాసు, ఇతర ప్రజాప్రతినిధులు మహిళలు అధికారులు పాల్గొన్నారు.

ఏలేశ్వరం ఎన్నికల హామీలను ఒక్కొక్కటిగా ప్రభుత్వం అమలు చేస్తోందని ప్రత్తిపాడు ఎంఎల్‌ఎ వరుపుల సత్యప్రభ అన్నారు. శుక్రవారం ఆమె స్త్రీ శక్తి పథకం కింద మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని ఏలేశ్వరం ఆర్‌టిసి డిపోలో శుప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి గొల్లపల్లి బుజ్జి, చైర్‌పర్సన్ అలమండ సత్యవతి, వైస్ ఎంపిపి చిక్కాల రాజేశ్వరి, కూటమి నాయకులు మేడిశెట్టి సూర్యకిరణ్, బొదిరెడ్డి గోపి, మూది నారాయణస్వామి, గొల్లపూడి త్రిమూర్తులు, మామిడి లలిత, దొంతంశెట్టి శైలజ పాల్గొన్నారు.

పెద్దాపురం ఎంఎల్‌ఎ నిమ్మకాయల చినరాజప్ప పెద్దాపురం బస్ కాంప్లెక్స్‌లో మహిళలకు ఉచిత బస్సు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ తుమ్మల బాబు, మాజీ మున్సిపల్ చైర్మన్ రాజా సూరిబాబు రాజు, టిడిపి పట్టణ అధ్యక్ష కార్యదర్శులు, రంధి సత్యనారాయణ, తూతిక రాజు, నూనె రామారావు జనసేన పట్టణ అధ్యక్షుడు పొలమరశెట్టి సత్తిబాబు పాల్గొన్నారు.

పిఠాపురం స్థానిక ఆర్‌టిసి కాంప్లెక్స్‌లో జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి మర్రెడ్డి శ్రీనివాస్, టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి, మాజీ ఎంఎల్‌ఎ ఎస్‌విఎస్ఎన్ వర్మ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సారథ్యంలోని కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో ఎన్నో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టిందన్నారు.

తుని ప్రభుత్వ విప్, ఎంఎల్‌ఎ యనమల దివ్య జెండా ఊపి ఉచిత బస్‌ను ప్రారంభించారు. ఆర్‌టిసి డిపో డిఎం జిజివి.రమణ ఆధ్వర్యంలో తుని గొల్ల అప్పారావు సెంటర్‌లో జెండా ఊపి బస్సును ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ నార్ల భువన సుందరి, మాజీ ఎంఎల్‌ఎ రాజా అశోక్ బాబు, కూటమి నాయకులు యనమల రాజేష్, కుసుమంచి శోభారాణి, చింతంనీడి అబ్బాయి, సుర్ల లోవరాజు, మోతుకూరి వెంకటేష్, అంకంరెడ్డి రమేష్, ఇనుగంటి సత్యనారాయణ, మల్ల గణేష్, వెలగా వెంకట కృష్ణారావు, పోతల సూరిబాబు, కుక్కడపు బాలాజీ, బడే మంగ పాల్గొన్నారు.

జగ్గంపేట ఉచిత బస్సును ఎంఎల్‌ఎ జ్యోతుల నెహ్రూ ప్రారంభించారు. స్థానిక బస్టాండ్ వద్ద ఈ పథకాన్ని ప్రారంభించి మహిళలతో కలిసి ఆయన ప్రయాణించారు. ఈ కార్యక్రమంలో సిడిపిఒ ఎం.పూర్ణిమ, ఏలేశ్వరం డిపో మేనేజర్ జివి.సత్యనారాయణ పాల్గొన్నారు.



కాకినాడలో స్త్రీ శక్తి పథకం ప్రారంభోత్సవంలో మాట్లాడుతున్న కలెక్టర్

నేరాలు ఘోరాలు

పేకాడుతున్న నలుగురు అరెస్ట్

ప్రజాశక్తి - ఆలమూరు

మండలంలోని జొన్నాడ తారకరామా కాలనీ శివారులో పేకాట శిబిరంపై పోలీస్ సిబ్బందితో దాడి చేసి నలుగురిని అరెస్టు చేసినట్లు ఎస్ఐ జి.నరేష్ శుక్రవారం తెలిపారు. వివరాలు ప్రకారం.. మండలంలో వివిధ ప్రదేశాలలో పేకాట శిబిరాలు నిర్వహిస్తున్నట్లు సమాచారంతో ప్రత్యేక నిఘాను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అందులో భాగంగా జొన్నాడ తారకరామా కాలనీ శివారులో ముందస్తు సమాచారం మేరకు ఆకస్మిక దాడి చేసి నలుగురిని అదుపులోకి తీసుకొని వారి వద్ద నుంచి రూ.2700 స్వాధీనం చేసుకుని నగదు సీజ్ చేసినట్లు ఎస్ఐ తెలిపారు. అలాగే వారిపైనా ఎపి గేమింగ్ యాక్ట్ పై కేసు నమోదు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

అత్యాచారం కేసులో హోం గార్డు అరెస్ట్

ప్రజాశక్తి -ముమ్మిడివరం

అత్యాచారం కేసులో హోం గార్డును శుక్రవారం అరెస్టు చేశారు. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి కాట్రేనికోన పోలీస్ స్టేషన్‌లో హోంగార్డుగా పనిచేస్తున్న బీర నాగరాజు హైవే మొబైల్‌లో వాహనంపై విధులు నిర్వహిస్తున్నాడు. అయితే నాగరాజు ముమ్మిడివరానికి చెందిన ఒక యువతితో పరిచయం పెంచుకొని ఆమెను పెళ్లి చేసుకుంటానని నమ్మించి మోసం చేశాడు. ఆమెతో పెళ్లికి నిరాకరించాడు. బాధితురాలు ముమ్మిడివరం పోలీసులకు ఫిర్యాదు చేసింది. దీనిపై కేసు నమోదు చేసి నాగరాజును పోలీసులు అరెస్ట్ చేశారు. అతనిని మెజిస్ట్రేట్ ముందు హాజరు పరచగా రిమాండ్ విధించినట్లు ఎస్ఐ జ్వాలా సాగర్ తెలిపారు.



బెలూన్లు ఎగరవేస్తున్న మంత్రి లక్ష్మీనారాయణన్, ఎంఎల్ఎ

ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవం

ప్రజాశక్తి - యానాం

యానాంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక జిఎంసి బాలయోగి క్రీడా మైదానంలో పుదుచ్చేరి ప్రజా పనులశాఖ మంత్రి లక్ష్మీనారాయణన్ ముఖ్య అతిథిగా వేడుకల్లో పాల్గొన్నారు. జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. అనంతరం పోలీసుల గౌరవవందనం స్వీకరించారు. ఎంఎల్ఎ గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్, ప్రాంతీయ పరిపాలనాధికారి మునిస్వామి, మున్సిపల్ కమిషనర్ బుద్ధి అఖిల్, ఎస్పి చింతా కోదండరామ్ శాంతి కపోతాలను, త్రివర్ణ బెలూన్లను గాలిలోకి ఎగురవేశారు. పోలీసులు, హోమ్ గార్డులు, ఆయా పాఠశాలలకు చెందిన స్కౌట్ దళాలు భారీ కవాతు నిర్వహించాయి. ఈ కార్యక్రమంలో పుదుచ్చేరి ఢిల్లీ ప్రత్యేక ప్రతినిధి మల్లాడి కృష్ణారావు, అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎస్ఐ నూకరాజుకు పోలీస్ సర్వీస్ మెడల్

ప్రజాశక్తి - యానాం

పుదుచ్చేరి ప్రభుత్వం ఇచ్చే రాజీవ్ గాంధీ పోలీస్ ప్రతిభా సేవా పతకానికి యానాం పోలీస్ శాఖ ట్రాఫిక్ ఎస్ఐ శేరు నూకరాజు ఎంపికయ్యారు. శుక్రవారం పుదుచ్చేరిలో జరిగిన 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో సిఎం రంగసామి చేతుల మీదుగా పోలీస్ సర్వీస్ మెడల్‌ను స్వీకరించారు. ఈ సందర్భంగా నూకరాజు ను పలువురు అభినందించారు.



గంగార్జునను సత్కరిస్తున్న సర్పంచ్ భవాని

కష్టపడితే లక్ష్యాలను సాధించొచ్చు

ప్రజాశకి-ప్రత్తిపాడు

క్రమశిక్షణతో కష్టపడితే జీవితంలో అనుకున్న లక్ష్యాలను సాధించవచ్చని వైసిపి మండల కన్వీనర్ రామిశెట్టి నాని అన్నారు. గ్రామానికి చెందిన సుంకర గంగార్జున ఇటీవల కానిస్టేబుల్‌కు ఎంపిక కావడంతో గంగార్జునను సర్పంచ్ తుమ్మల భవాని, వైసిపి మండల కన్వీనర్ రామిశెట్టి నాని సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కొప్పన వెంకన్నబాబు, కొప్పన గంగారావు, రామకుర్తి రాజా, కొప్పన రాంబాబు, చింతపల్లి ఏసు, తిరగటి రాజా పాల్గొన్నారు.

ఘనంగా వరలక్ష్మీ వ్రతాలు

ప్రజాశక్తి - పెద్దాపురం

తిరుపతి గ్రామంలోని శ్రీశృంగార వల్లభ స్వామి ఆలయంలో శ్రావణమాసం సందర్భంగా శుక్రవారం వరలక్ష్మీ వ్రతాలు ఘనంగా నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమాలలో సుమారు 2000 మంది మహిళలు పాల్గొన్నారు. ఈ పూజలకు సంబంధించి పూజా సామాగ్రి దేవస్థానం వారు ఉచితంగా అందజేశారు. అనంతరం అన్నదానం నిర్వహించారు. ఇఒ వడ్డి శ్రీనివాసరావు, అర్చకులు పెద్దింటి పురుషోత్తమాచార్యులు, పెట్టింటి నారాయణాచార్యులు, తిరుపతి సర్పంచ్ మొయిళ్ల కృష్ణమూర్తి పాల్గొన్నారు.

సామూహిక వ్రతాలకు 6వేల మంది మహిళలు


ప్రజాశక్తి - రామచంద్రపురం

ద్రాక్షారామ శ్రీ భీమేశ్వర స్వామి దేవస్థానంలో నిర్వహించిన సామూహిక వరలక్ష్మి వ్రతాలకు 6000 మంది మహిళలు హాజరైనట్లు కార్యనిర్వాహణాధికారి అల్లు వెంకట దుర్గ భవాని తెలిపారు. మహిళలకు ఉచితంగా చీర, జాకెట్, వరలక్ష్మీ రూపు, ఇతర పూజ సామగ్రి దాతల సహకారంతో దేవస్థానం ఏర్పాటు చేసింది. పూజల అనంతరం యాత్రికులందరికీ స్వామివారి ఆలయంలో అన్న ప్రసాదం అందజేశారు.

సేవలకు సత్కారం...

స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా పలు విభాగాల్లో అత్యుత్తమ సేవలు అందించిన ప్రభుత్వ అధికారులు, సిబ్బందికి ఉత్తమ సేవా పురస్కారాలను అందించారు. ఆయా జిల్లాల్లో మంత్రులు, కలెక్టర్ల నుంచి వారు పురస్కారాలను స్వీకరించారు. అలాగే డివిజన్, మండల స్థాయిల్లోనూ ఉత్తమ సేవలు అందించిన అధికారులు, ఉద్యోగులు, సిబ్బందికి ప్రశంసా పత్రాలను అందించారు.





కాకినాడలో డిప్యూటీ సిఎం పవన్‌కళ్యాణ్, కలెక్టర్ షాన్‌మోహన్ సగిలి నుంచి నుంచి అవార్డులు అందుకుంటున్న గ్రహీతలు వరుసగా కాకినాడ ఆర్‌డి మల్లిబాబు పెద్దాపురం ఆర్‌డిఒ శ్రీరమణి, యు.కొత్తపల్లి తహశీల్దార్ జి.చిన్నారావు, జగ్గంపేట సిఐ వైఆర్‌కె.శ్రీనివాస్, వైద్యులు ప్రణీత్, ఆర్ అండ్ బి ఎఇ సాయికిరణ్, ఏలేశ్వరం విఆర్ఒ ఎ.కిశోర్, కత్తిపూడి ఎంవిఐ బి.శ్రీనివాస్, హెచ్ఎం ఆర్.సత్యవేణి, సాస్ డైరెక్టర్ యాళ్ల పద్మలత, అడబాల రత్నప్రసాద్,





డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ కలెక్టర్ మహేష్‌కుమార్, మంత్రి సుభాష్ నుంచి పురస్కారాలు అందుకుంటున్న అధికారులు వరుసగా... ఆలమూరు ఎంపిడిఒ రాజు, పి.గన్నవరం ఎడిఎ విజయ్‌కుమార్, డిటి సుబ్బరాజు, ఇఒ వీర్రాజు, మున్సిపల్ ఉద్యోగి బి.వీరన్నశానిటరీ ఇన్‌స్పెక్టర్ ముత్యాల సుబ్బరాజు, ఇన్‌స్ట్రక్టర్ నరసింహచంద్రకుమార్, వ్యవసాయ సహాయకురాలు స్పందన, కంప్యూటర్ ఆపరేటర్ సత్తిబాబు, ముమ్మిడివరం డిటి గోపాలకృష్ణ, కామనగరువు ఇఒరుద్రరాజు ఎస్ఎస్.సూరపురాజు, అక్కిరాజు చారిటబుల్ ట్రస్టు అధినేత లతేంద్రవర్మ,





తూర్పు గోదావరి జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి, మంత్రి కందుల దుర్గేష్ నుంచి అవార్డులు అందుకుంటున్న చాగల్లు తహశీల్దార్ ఎం.మెరికమ్మ, ఉండ్రాజవరం తహశీల్దార్ పిఎన్‌డి.ప్రసాద్, ఎంపిడిఒ వివిఎస్.రామారావు, ఇఒ జివివి.సత్యనారాయణ, గోకవరం ఎపిఒ అప్పలరాజు, చాగల్లు డిటి శ్రావణ్‌కుమార్, గోపాలపురం ఎఎస్ఒ జోడా వెంకటేశ్వరరావు, కడియం ఎంపిడిఒ రమేష్, దేవరపల్లి తహశీల్దార్, ఎం.శ్రీనివాస్, పెరవలి ఎస్ఐ ఎం.వెంకటేశ్వరరావు, ఆర్ఐ.పావని, బిక్కవోలు ఎంఎల్‌హెచ్‌పి మనీషా, నిడదవోలు జూనియర్ అసిస్టెంట్ సత్యప్రసాద్; సీనియర్ అసిస్టెంట్ కె.సాయిరామ్, ప్లానింగ్ సెక్రటరీ వెంకటసాయికుమార్

మరిడమ్మను దర్శించుకున్న తహశీల్దారు

ప్రజాశక్తి - పెద్దాపురం

పెద్దాపురం మరిడమ్మను శుక్రవారం తహశీల్దారు సిహెచ్.వెంకటలక్ష్మి దర్శించుకుని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ అసిస్టెంట్ కమిషనర్ కె.విజయలక్ష్మి ఆధ్వర్యంలో ఆలయ మర్యాదలతో ఆమెకు దర్శనం కల్పించి ప్రత్యేక పూజలు అనంతరం వేద పండితులు, ఆసాదులు ఆమెకు వేదాశీర్వచనాలతో అమ్మవారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. వేద పండితులు ఐవి.ప్రసాద్ శర్మ, ఎన్‌వి అవధాని, శంకర్, ఆసాదులు రాయి నాని, రామచంద్ర ప్రసాద్, సిబ్బంది ఎస్.రమణ, జి క్రాంతి, వరహాలు, శివ తదితరులు పాల్గొన్నారు.

పింఛన్ల తొలగింపును ఉపసంహరించుకోవాలి

ప్రజాశక్తి - ముమ్మిడివరం

కూటమి ప్రభుత్వం పింఛను తొలగింపు వెంటనే ఉపసంహరించుకోవాలని వైసిపి జిల్లా అధికార ప్రతినిధి కాశి రామకృష్ణ శుక్రవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఒక్క కొత్త పింఛను మంజూరు చేయకుండా, అర్హత కలిగి ఉండి ఎన్నో ఏళ్ళ_గా పించన్లు పొందుతున్న పేదలపై కక్ష సాధింపు చర్యలలో భాగంగా సుమారు 20 ఏళ్లుగా పింఛను పొందుతున్న వారి పించన్లు సైతం తొలగించడం అన్యాయం అన్నారు. వీటిలో వితంతు పింఛనుదార్లు ఉండటం గమనార్హం అన్నారు. పింఛను తొలగింపుకు విద్యుత్ బిల్లులు కారణంగా చూపడమే కాకుండా,ఇతరాత్ర కారణాలతో అర్హులైన చాలామందికి తల్లికి వందనం ఇవ్వకుండా మోసం చేశారని దుయ్యబట్టారు. కూటమి ప్రభుత్వం సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని చెప్పి ప్రజలను మోసం చేస్తుంది అని ఆరోపించారు. తొలగించిన పింఛన్లను వెంటనే పునరుద్ధరించాలని లేనిపక్షంలో ప్రజల పక్షాన పోరాడతామని ఆయన హెచ్చరించారు.



చెక్కులు అందుకున్న టెన్త్, ఇంటర్ విద్యార్థులు

నిత్యాన్నదానానికి విరాళం

ప్రజాశక్తి - మామిడికుదురు

మామిడికుదురు మండలంలోని అప్పనపల్లి శ్రీ బాల బాలాజీ స్వామిని ఆదుర్రుకు చెందిన గోకవరపు సత్యనారాయణమూర్తి, సీతామహాలక్ష్మి దంపతులు వారి కుటుంబ సభ్యులు శుక్రవారం దర్శించుకున్నారు. అనంతరం దేవస్థానంలో నిర్వహించే శాశ్వత నిత్యాన్నదాన ట్రస్ట్‌కు దాతలు రూ.10,116 విరాళంగా అందజేశారని ఆలయ సహాయ కమిషనర్ సత్యనారాయణ తెలిపారు . వీరికి ఆలయ అర్చకులు ఆశీర్వచనం చేసి, శ్రీ స్వామివారి చిత్రపటంను అందజేశారు.



దాతకు స్వామి వారి చిత్రపటం అందజేస్తున్న ఆలయ పర్యవేక్షకులు

ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు ప్రోత్సాహం

ప్రజాశక్తి - ఆత్రేయపురం

చదువులో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రోత్సాహకాలు అందజేశారు. మండల కేంద్రం ఆత్రేయపురం మహాత్మా గాంధీ ఎయిడెడ్ పాఠశాల మరియు కళాశాల లో పదవ తరగతి లో అత్యధిక సాధించిన ఎం.గోవర్ధన్‌కు రూ. 5 వేలు, ఇంటర్లో అత్యధిక మార్కులు సాధించిన బిహెచ్.ప్రియాంకకు రూ.10 వేలను డాక్టర్ ప్రముఖ హాంకాలాజిస్ట్ పి నారాయణ మూర్తి వారి పేరెంట్స్ పేరున ప్రోత్సాహాన్ని అందించారు కళాశాల కరస్పాండెంట్ ఎస్.రాజు మాట్లాడుతూ డాక్టర్ నారాయణ మూర్తి విద్యార్థులకు ప్రోత్సాహం అందించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ బి.వెంకటేశ్వరరావు, విద్యార్థులు పాల్గొన్నారు

విద్యార్థినులకు నగదు బహుమతులు

ప్రజాశక్తి -కరప

కరప నక్కా సూర్య నారాయణ మూర్తి జెడ్‌పి ఉన్నత పాఠశాలలో ఈ సంవత్సరం కూడా 1984-85 బ్యాచ్ తరుపున 10వ తరగతి స్కూల్ టాపర్స్ ముగ్గురు విద్యార్థునులకు నగదు ప్రోత్సాహకాలు అందజేశారు. శుక్రవారం హైస్కూల్లో జాతీయ జెండాను ఆవిష్కరించిన అనంతరం డి.రమ్యశ్రీ సత్యరత్నమణికి రూ.5000, ద్వితీయ స్థానం వచ్చిన ఎన్.తేజ దుర్గా భవానికి రూ.3000, తృతీయ స్థానం వచ్చిన కె.సంధ్యకు రూ.2000, విద్యార్థినులకు మాజీ సర్పంచ్ పోలిశెట్టి తాతీలు ద్వారా నగదు బహుమతి అందజేశారు. ఆకుల వెంకట శ్రీనివాస్, సలాది సుబ్బారావు, వత్సవాయి వెంకటపతిరాజు, డాక్టర్ శ్రీదేవి, నక్కా ప్రసన్న లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

వాడపల్లిలో బ్యాటరీ కారులు ప్రారంభం

ప్రజాశక్తి - ఆత్రేయపురం

వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయానికి వచ్చే యాత్రికుల సౌకర్యార్థం జెఎస్ఎన్.రాజు కనస్ట్రక్షన్స్ అధినేత జంపన సూర్యనారాయణ రాజు రూ. 12 లక్షల విలువైన బ్యాటరీ కార్లను అందించారు. వీటిని ఎంఎల్ఎ బండారు సత్యానందరావు ఆలయ డిసి నల్లం సూర్య చక్రధరరావుతో కలిసి శుక్రవారం ప్రారంభించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ వృద్ధులకు, వికలాంగులకు, చిన్నారులకు ఈ బ్యాటరీ కార్లు ఉపయోగపడతాయన్నారు. ఈ సందర్భంగా దాతలను అభినందించారు. వాడపల్లి వెంకటేశ్వర స్వామి వారి ఆలయం అభివద్ధిలో దాతల సహకారం మరువలేనిదన్నారు. బ్యాటరీ కార్లో దేవాలయం మాడవీధిలో చుట్టు ఎంఎల్ఎ బండారు సత్యానందరావు, యువ నాయకులు బండారు సంజీవ్ నడిపారు.




బ్యాటరీ కారును నడుపుతున్న ఎంఎల్ఎ సత్యానందరావు

అనంతరం ఎంఎల్ఎ బండారు సత్యానందరావు వెంకటేశ్వర స్వామిని దర్శనం చేసుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. పండితులు ఎంఎల్ఎకు వేదాశీర్వచనం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు కుసం పూడి రామకృష్ణంరాజు, ముదునూరి వెంకటరాజు, కంఠంశెట్టి శ్రీనివాస్, పాలూరి సత్యనందం, గణిశెట్టి వీరేష్, కొప్పిశెట్టి ప్రసాద్, కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

పిహెచ్‌సికి ఫ్యాన్ల బహూకరణ

ప్రజాశక్తి - మామిడికుదురు

లూటుకుర్రు పిహెచ్‌సికి జడ్‌పిటిసి సభ్యుడు కసిరెడ్డి ఆంజనేయులు ఆధ్వర్యంలో స్టానిక వాసులు తాడి భాస్కర్ రావు సీత దంపతులు, దాకే నవీన్ ప్రశాంతి దంపతులు కలిసి రెండు వాల్ ఫ్యాన్లను శుక్రవారం వైద్యాధికారిణి డాక్టర్ కె.సత్యవతికి అందజేశారు. ఈ సందర్భంగా దాతల ఔదార్యాన్ని ఆమె అభినందించారు.



లూటుకుర్రు పిహెచ్‌సికి వాల్ ఫ్యాన్లు అందిస్తున్న దాతలు

16 మద్యం సీసాల స్వాధీనం

ప్రజాశక్తి - సీతానగరం

మండలంలోని కూనవరం గ్రామంలో బెల్ట్‌షాపులపై పోలీసులు దాడి చేసి 16 మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నారు. ఎస్ఐ రామ్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం...స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా శుక్రవారం మద్యం షాపులను ప్రభుత్వం మూసివేయించింది. ఈ నేపథ్యంలో బెల్ట్‌షాపుల ద్వారా మద్యం విక్రయిస్తున్నట్లు ఎస్ఐకి సమాచారం వచ్చింది. దీంతో ఎస్ఐ సిబ్బందితో కలిసి కూనవరంలో దాడి చేశారు. ఈ దాడిలో 16 మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నారు. మద్యాన్ని విక్రయిస్తున్న వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.